షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

సంపుటి : 1　సంచిక : 333　ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్　శనివారం 2 నవంబర్ 2024　పేజీలు 8 : వెల 5/-　ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# గులాబీ నేతలకు రివర్స్ పంచ్



- సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.
- ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ముందడుగు వేస్తున్నారు.
- ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు.
- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే.

హైదరాబాద్

అయ్యా నేతలారా.. మీ రాక కోసం మేము వెయిటింగ్. మీకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మీరందరూ రండి.. ఒక్కరోజు మాతోపాటు కలిసి ఉండండి. మీకోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాం. మీరందరూ తికమక చెందకుండా.. మీకు బస ఏర్పాటు చేసిన గదుల వద్ద మీ చిత్రాలను ఉంచాం. ఇక రండి.. ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు. ఎవరిని ఉద్దేశించో తెలుసా.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే. మూసీ పునరుజ్జీవం కోసం తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు - మిగతా3లో



## బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది

- పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క విసుర్లు
- విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యం
- విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు
- ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయి
- అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదు

హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు - మిగతా3లో



'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా

## కొత్త పదం 'బ్రాట్'

- విశ్వాసం, స్వతంత్రత, సుఖాలు కోరుకునే వైఖరి అనే అర్థాలిస్తున్న పదం
- 2024లో ఎక్కువ మాట్లాడుతున్న పదాల్లో ఒకటని పేర్కొన్న కాలిన్స్ డిక్షనరీ
- యూకే సింగర్ చార్లీ ఆల్బమ్‌లో వాడిన పదానికి డిక్షనరీలో చోటు

# తెలంగాణలో మయోనైజ్ బ్యాన్

- ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు
- ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ
- రాష్ట్రంలో పలు హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు కీలక సూచనలు
- రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలి



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో పలు హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని దామోదర రాజనర్సింహా ఆదేశించారు. కల్తీ ఆహారపదార్థాల్ని తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని - మిగతా3లో



## తెలంగాణకు కొత్త సీఎం కన్ఫామ్

- బీజేఎల్పీ నేత సంచలన కామెంట్స్
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం
- కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదు.



అక్టోబరులో రికార్డ్ స్థాయిలో

## జీఎస్టీ వసూళ్లు

- రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు
- గత ఏడాదితో పోలిస్తే పోలిస్తే 8.9 శాతం, గత నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదు
- రూ.33,821 కోట్లు సీజీఎస్టీ, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలు
- 2024లో ఇప్పటి వరకు నమోదైన వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు

## కీసర ఎలక్ట్రికల్ ఆపరేషన్ డీఈ లింగయ్య గౌడ్ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి

షణ్ముఖ వెలుగు కీసర ప్రతినిధి నవంబరు 01

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర మండలంలోని ఎలక్ట్రికల్ ఆపరేషన్ డిఇ లింగయ్య గౌడ్ నిర్లక్ష్య వైఖరిపై మండిపడుతున్న కాంట్రాక్టర్లు ఎలక్ట్రికల్ ఆపరేషన్ డీఈ గా చార్జీ తీసుకుని ఇరవై రోజులు అవుతున్నా ఒక్క మంజూరు ఫైల్ మీద కూడా ఇంత వరకు సంతకం చేయలేదని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టర్లు. డబ్బులు ఇస్తేనే ఫైలు పై సంతకం చేస్తారా లేకపోతే చేయరా డబ్బుల కోసమేనా అనే అనుమానం కూడా వ్యక్తం అవుతుందన్నారు. ఒక పక్క ప్రజలు మాకు పనులు అవడం లేదు అని మా పైన చాలా ఒత్తిడి చేస్తున్నారు. ఫైల్ మీద సంతకం చేయకుండా ఫైల్ మంజూరు చేయనప్పుడు మేము ఎలా పనులు చేయాలి ఫైలు పై సంతకం కానప్పుడు ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడంతో ప్రజలు మాపై దుమ్మెత్తి పోస్తున్నారని ఇప్పటికైనా డీఈ బాధను అర్థం చేసుకొని మంజూరు ఫైల్ మీద సంతకాలు చేసి ఫైళ్లను మంజూరు చేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.



# అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 01** అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలోని అన్ని గదులను పరిశీలించి రోగులతో మాట్లాడుతూ వసతులు వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని పీహెచ్ సీ ల కంటే అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉందని వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. తన సొంత మండలంలో ఉద్యోగం చేయటం అదృష్టమని ప్రశంసిస్తూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతి గా పూర్తి చేయాలని అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఆర్ఐ ఉపేందర్ హాస్పటల్ సిబ్బంది సరోజన నాగమణి పవన్ రాజ్ మరియా రాణి తదితరులు పాల్గొన్నారు

# మందులు లేకుండా బస్తి దావఖానలు నడిపించడం వృధా

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 01:** సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ ఈ సేవా సెంటర్ వద్ద ఉన్న బస్తి దావాఖాన ను సందర్శించి పేద ప్రజలకు వైద్యాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఢిల్లీ తరహాలో బస్తి దావా ఖాన లను ప్రారంభించింది .కానీ నేడు ఆ బస్తి దావాఖన లో కనీసం బీపీ,షుగర్ లాంటి రోగాలకు అందించే మందులు కూడా లేవని ప్రజలూ రోగులు నిత్యం మందులు లేవని తిరిగి వెళ్ళిపోతున్నారని,ఉన్న మందులు కనీసం 10 రోజులకు కూడా సరిపోవట్లేదని అలాగే రక్త పరీక్షలు కూడా సరిపోను చెయ్యట్లేదని దానికి సరిపడా సిరంజీ లు లేవని డాక్టర్,లాబ్ అసిస్టెంట్ లు చెపుతున్నారని దీని వల్ల ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని ప్రభుత్వం వైద్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోగులకు సరిపడా నాణ్యమైన మందులను సరఫరా చెయ్యాలని ప్రభుత్వానికి చేతకాక పోతే ప్రజలను మభ్యపెట్టకుండా ఆసుపత్రులను మూసుకోవాలని అన్నారు. జిల్లా మెడికల్ హెల్త్ అధికారి ని ఫోన్ లో సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని,ఇలాంటి డిఎమ్ హెచ్ఓ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని ఇలాగే వ్యవహరిస్తే పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సదానంద్ సహ దేవ్ రెడ్డి మునిసిపల్ అధ్యక్షుడు రాములు,జైపాల్ రెడ్డి,ప్రజా నాట్యమండలి బాబు స్థానికులు ఖయ్యుం క్రాంతి,ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం

**– బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01:** వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు గురుకులాలు ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంపై బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డైట్ ఛార్జీల విషయానికొస్తే 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూపాయలు 950 నుంచి రూ.1330 కు 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు 1500 నుంచి 2100 కు పెంచారని అన్నారు. కాస్మొటిక్ చార్జీల విషయానికొస్తే అమ్మాయిలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి 175 కు,8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంచారని,అబ్బాయిలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు,8 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచారన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్ %ಁ% కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వానించిన గోవర్ధన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01:** దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,ఈవో మదేనేశ్వర్ అర్చకుల బృందం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి టీ పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి,తదితర కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలసి శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా విచ్చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు

## రాఖీ పటేల్ మొదటి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 01:** గత సంవత్సరం క్యాన్సర్ తో పోరాడుతూ మృతి చెందిన రాఖీ పటేల్ మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక భరతమాత కూడలి వద్ద మిత్రులు నాయకులు శ్రేయోభిలాషులు రాఖీ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చిన్న వయసులో క్యాన్సర్ తో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మిత్రులు నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 01:** కోరుట్ల పట్టణంలోని స్థానిక జవహర్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గుడి లోపలికి ప్రవేశించే మార్గాలని ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో నిర్మించిన సిమెంట్ వరండా నీళ్ల వసతులకు సంబంధించిన పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించి మరమ్మత్తుల విషయాలను స్థానికులను నాయకులను అడిగి తెలుసుకుని తగు సూచనలను చేశారు ఇట్టి కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కౌన్సిలర్ లు పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం వాసం అజయ్ పెరుమండ్ల సత్యనారాయణ ఆర్ భూమయ్య కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 01:** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వీణ వంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ ఫొటో కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం ఈరోజు కు కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలుస్తున్న ఇందిరమ్మ కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు అర్పించారు యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి వ్యవహారపరంగా ఎలా ఉండాలో ఇందిరా గాంధీ ఆదర్శం అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం అభివృద్ధి పేదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఇందిరా గాంధీ దే అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ సీనియర్ నాయకులు గంగాడి రాజి రెడ్డి ఒడ్డె పల్లి కొమురయ్య నల్ల కొండల్ రెడ్డి ఈదూనూరి పైడి కుమార్ జున్నుతుల మధుకర్ రెడ్డి కామిడి శ్రీపతి రెడ్డి కంకణాల జగదీశ్ రెడ్డి నాగిడి రాం రెడ్డి కాండే మహేందర్ మద్దుల ప్రశాంత్ ఆవాల రామకృష్ణ తాళ్లపల్లి తిరుపతి దాసారపు రమేష్ మాజీ సర్పంచులు చిన్నాల అయిలయ్య కర్ర తిరుపతిరెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్ గూటం సమ్మిరెడ్డి మేడగొని శ్రీనివాస్ ఎండి రషీద్ ఎండి సలీం సుఖాసి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఐదు లక్షల విలువ గల రైల్వే కాపర్ వైరు చోరీ - 48 గంటల వ్యవధిలో పట్టివేత





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 01:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న రైల్వే శాఖకు చెందిన ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ గోదాం లో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర లక్షల విలువ చేసే కాపర్ వైర్ ను నవంబర్ 29వ తేదీన గోదాం షటర్ తాళాలు పగల కొట్టి సుమారు 500 కేజీలు కాపరు వైరు ను దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా 48 గంటల్లో పట్టుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. బండావతి సందీప్ అనే వ్యక్తి మరో వ్యక్తి బాలు తో కలిసి నవంబర్ 29 న సుమారు 5 లక్షల విలువచేసే కాపరు వైరును దొంగతనం చేసి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిసింది. దొంగతనం జరిగినట్లు గోడౌన్ ఇంచార్జి జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని కేసును ఛేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం హెడ్ కానిస్టేబుల్ మోహన్ సదయ్య సంపత్ లతో పాటు కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని సిఐ అభినందించారు.

# కుటుంబ సర్వే విధుల నుండి మినహాయించండి



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 01:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక-ఆర్థిక- విద్యా-ఉపాధి-రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) విధుల నుండి మినహాయించాలని రాష్ట్ర సిఐటియు కార్యవర్గం ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్స్ ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయం, కుల సర్వే (సమగ్ర) ఇంటింటికీ కుటుంబ సర్వే) చేయడానికి అంగన్వాడీ టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వేశారని ప్రస్తుతం పిల్లల బరువులు పిల్లలకు బాలామృతం పంపిణీ ఎంఎల్.సి ఎన్నికల నేపథ్యంలో బిఎల్ఓ విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పని ఒత్తిడి ఎక్కువగా కావడం వలన అంగన్వాడీ టీచర్ లను సమగ్ర ఇంటింటికీ కుటుంబ సర్వేలో ఎన్యుమరేట్ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అధ్యక్షురాలు ఎస్ రేష్మ, అంగన్వాడీ టీచర్లు వనిత బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 01 :**భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 40 వ వర్ధంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి గొడిశాల పరమేష్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి దేవేందర్ రెడ్డి పైడిపల్లి దేవేందర్ వెంకన్న నెరేళ్ల కుమార్ మోహన్ రెడ్డి కురిమిండ్ల చిరంజీవి తిరుపతి రెడ్డి మల్లారెడ్డి రాజేశ్వర్ రెడ్డి రాజబాబు రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి రాఖీ పటేల్ సమితి చేయూత

– రాఖి పటేల్ సేవా సమితి ఏర్పాటు సందర్భంగా సభ్యుల వెల్లడి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 01:** క్యాన్సర్ తో బాధపడుతున్న కుటుంబాలకు తమ వంతుగా ఎంతో కొంత చేయూత అందిస్తామని రాఖి పటేల్ సేవ సమితి సభ్యులు వెల్లడించారు. తమతో పాటు చిన్నతనం నుండి కలిసి మెలిసి తిరిగి అందరు కలిసి చదువుకొని అంతలోనే అకస్మాత్తుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తమ మిత్రుడైన ముత్యాల రాఖి పటేల్ మరణించి సంవత్సరం అయిన సందర్భంగా ఆ మరణాన్ని జీర్ణించుకోలేని మిత్రులు ఇకపై ఈ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు తమ వంతుగా ఎంతో కొంత సహాయం అందించడమే లక్ష్యంగా ఏకంగా మిత్రుడి పేరు మీదనే రాఖి పటేల్ సేవ సమితిని ఏర్పాటు చేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఈ సేవా సమితి ద్వారా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు ఆసరాగా నిలుస్తామని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రానికి చెందిన కరత్ వనిత గత కొద్ది రోజులుగా బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకొని రాఖీ పటేల్ సేవ సమితి ద్వారా కుటుంబ సభ్యులకు 6000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ సేవా సంస్థ ద్వారా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు ఇక నుండి తమ వంతుగా తోచినంత సహాయం అందిస్తామని తెలిపారు. ఇందుకు గాను పలువురు సేవ సమితి సభ్యులను అభినందించారు. ఇట్టి సేవా కార్యక్రమంలో కనుక సంజీవ్ లవంగ శివ ఇల్లెందుల మనోజ్, మినుగు నరేష్ ముత్యాల ప్రశాంత్ విక్కీ కనుక రాకేష్, ధనుష్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ మహాలక్ష్మీ పూజ మహోత్సవం





**షణ్ముఖ వెలుగు ముథోల్ ప్రతినిధి నవంబరు 01:** ముథోల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీ మహాలక్ష్మి పూజ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ కు ముందుగా లక్ష్మీ పూజ మహోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. రాత్రి సమయంలో వ్యాపారస్థులు తమ తమ షాపుల్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య లక్ష్మీ అమ్మ వారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో వ్యాపారంలో లాభాలు రావాలని వేడుకున్నారు. అదే విధంగా ఇళ్లల్లో సైతం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో పాటు పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలు తో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. దుకాణాలను రంగురంగుల విద్యుత్తు దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు వ్యాపార సముదాయం ముందు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఒరిస్సా నుండి హైదరాబాద్ కు హాష్ ఆయిల్ ను తరలిస్తున్న పాత నేరస్తులు అరెస్టు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 01:** దాదాపు వెయ్యి కిలోమీటర్ల నుండి ద్విచక్ర వాహనంపై ప్రయాణించి నగరానికి అక్రమంగా తరలిస్తున్న 2.6లీటర్ ల హ్యాష్ ఆయిల్ ను సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు, బాలానగర్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి 12 లక్షలు విలువ చేసే మాదక ద్రవ్యాలు ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి సురేష్ వెల్లడించారు. ఈ వివరాలను శుక్రవారం షాపూర్ నగర్ లోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి సురేష్ కుమార్,అడిషనల్ డీసీపీలు ఎసిపి లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి సామ్రాట్ హోటల్ వద్ద గుట్టు చప్పుడు కాకుండా హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముఠా పై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముగ్గురిని సుమన్(25)లాలు(38) విజయ్ కుమార్(32) లను అదుపులోకి తీసుకున్న బాల నగర్ ఎస్ఓటి పోలీసులు వారి వద్ద నుండి 2.6లీటర్ల హష్ ఆయిల్,3 సెల్ ఫోన్లు లు,ఒక ద్వి చక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు13లక్షల 50వేలు ఉంటుందని డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. నిందితులు ఒరిస్సా రాష్ట్రం నుంచి హష్ ఆయిల్ తీసుకొని ద్విచక్ర వాహనంపై పోలీస్ చెక్ పోస్ట్ ల వద్ద దొరకకుండా ఉండేందుకు ద్విచక్ర వాహనంపై ప్రయాణించారని హష్ ఆయిల్ నగరానికి తీసుకొచ్చి విద్యార్థులకు అమ్మ కాలు చేపడుతున్నారు అని తెలిపారు. గతంలో వీరి పై ఆంధ్రా తెలంగాణ లో జనగామ బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎన్ డి పిఎస్ యాక్ట్ కింద కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు సురేష్ కుమార్ వెల్లడించారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి నా బాధ్యత

: రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 01:** బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల గణన ద్వారా ఈ రాష్ట్రంలోని బలహీన వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ రంగాలతో పాటుగా రాజకీయంగా వారికి జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా దక్కుతుందని అన్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన పది నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మాది చేతల ప్రభుత్వమని అందుకే అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్





అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు. వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపండి. వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు పదివేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో దళిత కుటుంబాలకు చెందిన భూములను అభివృద్ధి చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే న్యాయపరమైన అంశాలపై చర్చించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ మలి పెద్ది శరత్ చంద్రారెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి కార్పొరేటర్ లు కో ఆప్షన్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుల గణనలో నాయక పోడు తెగ గా నమోదు చేయండి

రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య

**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి నవంబర్ 01:** ప్రభుత్వం నిర్వహించే కుల గణన లో నమోదు చేసే టప్పుడు నాయక్ నాయక నాయకపు అని కాకుండా నాయక పోడుగా అధికారులు నమోదు చేసుకోవాలని ఆదివాసి నాయక పోడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడు నిజం పాలలో 1950 సంవత్సరంలో నాయక పోడులను తీసుకువచ్చి గోండు తెగలలో కల్పి, మా తెగకు అన్యాయం చేశారని, గోండు నాయక పోడు తెగలను వేరువేరుగా జనాభా ప్రకటించాలని గోండు తెగలో కలపడం వల్ల మా జనాభా లెక్కల్లో లేకుండా పోయిందన్నారు.గతంలో ఆ విధంగా నమోదు చేయడం వలన ఇతర తెగలలో కలపడం వలన మా జనాభా కు పూర్తిగా నష్టం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా జనాభా ఉన్న మాకు ప్రభుత్వం లెక్కల ప్రకారం చూస్తే జనాభా లేకపోవడం పట్ల మా తెగకు పూర్తి అన్యాయం జరుగుతుందని అన్నారు. కుల గణన పూర్తయిన తర్వాత నాయక పోడు తెగ జనాభాను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని, మా తెగకు సీరియల్ నెంబర్ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇంటింటికి వస్తే తప్పనిసరిగా అధికారులకు వివరాలు ఇచ్చి సహకరించి మన తెగ నాయక పోడు గా నమోదు చేయించండి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుండి ఇంటింటా చేపట్టనున్న



సర్వేను అధికారులకు దగ్గరుండి సమాచారం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జాన్ సత్య నర్సయ్య, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

షణ్ముఖ వెలుగు ముథోల్ ప్రతినిధి నవంబరు 01 : మండల కేంద్రమైన ముథోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జ యంతి వేడుకలను మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో ఘనంగా జరు పుకున్నారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం అలుపెరుగని ఉక్కు సం కల్పం తో సంస్థానాల విలీనం లో కీలకపాత్ర పోషించారన్నా రు.స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది మనలో సమైక్యతను నింపిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐ క్యత దినోత్సవంగా జరుపు



కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ నాయ కులు దేవోజీ భూమేష్ తాటి వార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్ వరగంటి జీవన్ మోహన్ డాక్టర్ దుర్గ ప్రసాద్ దర్బార్ నరేష్,గడ్డం అనిల్ ముద్దుల శంకర్,గంగా ప్రసాద్, లవన్ , సాయినాథ్ తో పాటు తదితులున్నారు

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి - వీడిసి

**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి నవంబరు 01 :** నిర్మల్ జిల్లా బాసర లోని ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుందని వాటిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తున్నారని వీడిసి కమిటీ సభ్యులు స్థానిక తాహసిల్దార్ పవన్ చంద్ర కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ప్రైవేటు భవన నిర్మాణాల కార్మిక సంఘం కొరకు భూమిని చదును చేసి పనులు చేపట్టారని వాటిపై సమగ్ర సర్వే చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని,అదేవిధంగా మండల కేంద్రంలో సర్వే నెంబర్ 4 లో గల 18 ఎకరాల భూమిలో కేంద్రీయ విశ్వ విద్యాలయం కొరకై పనులను వెంటనే ప్రారంభించాలని, 2025- 26 విద్యా సంవత్సరం గాను తరగతులను ప్రారంభించే దిశగా చూడాలని తహసిల్దార్ ను కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ(వి డి సి) కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొత్త పుంతలు తొక్కుతున్నపారిశ్రామిక రంగం

**ముంబై :** దేశంలోని పారిశ్రామిక రంగం నుండి ఆర్థిక వ్యవస్థకు గొప్ప వార్త అందింది. దేశ పారిశ్రామికోత్పత్తికి వెన్నెముకగా ఉన్న కోర్ సెక్టార్ ఆగస్టులో షాక్ నుంచి కోలుకుంది. సెప్టెంబర్‌లో 8 ప్రధాన రంగాల ఉత్పత్తి ఏడాది ప్రాతిపదికన 2% పెరిగింది. ఆగస్టులో 1.8 శాతం క్షీణత నమోదైంది. ఆగస్టులో తగ్గుదల భారత పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థపై అనేక సందేహాలకు దారితీసింది. దాదాపు 41 నెలల తర్వాత తొలిసారి తగ్గింది. ఆగస్టు నెలతో పోల్చితే ప్రధాన రంగాల ఉత్పత్తి 2 శాతం పెరిగిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు, బొగ్గు, ఎరువులు, విద్యుత్, ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2024లో సానుకూల వృద్ధిని నమోదు చేసిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ (ఐసిఐ)ని విడుదల చేసింది. ఇందులో సెప్టెంబర్‌లో దేశంలోని 8 ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి గణాంకాలను పంచుకున్నారు. ఈ గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో కోర్ సెక్టార్ 2% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా రిఫైనరీ, సిమెంట్ రంగాల ఉత్పత్తిలో అత్యధిక వృద్ధి నమోదైంది. ఈ 8 పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఐఖ)లో 40.27% ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ రంగం పనితీరు దేశ పారిశ్రామిక కార్యకలాపాలకు ఆర్థిక ఆరోగ్యానికి బేరోమీటర్‌గా పనిచేస్తుంది.ఇండెక్స్‌లో 2.63 శాతం వెయిటేజీని కలిగి ఉన్న ఎరువుల ఉత్పత్తి, గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.9 శాతం పెరిగింది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు దాని సంచిత సూచిక మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1.7 శాతం పెరిగింది. సెప్టెంబరు 2024లో స్టీల్ ఉత్పత్తి 1.5 శాతం పెరిగింది. సిమెంట్ రంగానికి సంబంధించి, ఉత్పత్తి 7.1 శాతం పెరిగింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్ మరియు విద్యుత్ ప్రధాన రంగాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.2 శాతంగా ఉంది. ఎఐఎ ఎనిమిది ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి సంయుక్త , వ్యక్తిగత పనితీరును కొలుస్తుంది. సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు మరియు ఉక్కు. ఎనిమిది ప్రధాన పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఐఖ)లో చేర్చబడిన వస్తువుల బరువులో 40.27 శాతం కలిగి ఉంటాయి. మొత్తం పారిశ్రామిక వృద్ధిని కొలిచే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపి)కి ఎనిమిది ప్రధాన రంగాలు 40.27 శాతం సహకారం అందిస్తున్నాయి.

**ప్రథమార్థంలో 4.2 శాతం వృద్ధి**
మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, జూన్ 2024లో ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ తుది వృద్ధి రేటు 5.0 శాతంగా ఉంది. ఇది కాకుండా, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత వృద్ధి రేటు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 4.2 శాతం ఎక్కువ.

**బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరుగుదల**
2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి త్రైమాసికంలో గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే క్యుములేటివ్ ఇండెక్స్ 5.9 శాతం పెరిగింది. 8 కోర్ ఇండెక్స్‌లో బొగ్గు ఉత్పత్తి బరువు 10.33 శాతం.

**ముడి చమురు ఉత్పత్తి తగ్గుదల**
సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఉత్పత్తిలో 3.9 శాతం క్షీణత ఉంది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత ఇండెక్స్ మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2.1 శాతం క్షీణించింది. ఐసీఐలో ముడి చమురు ఉత్పత్తి బరువు 8.98 శాతం.

**సహజ వాయువు తగ్గింపు**
సహజవాయువు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.3 శాతం తగ్గింది. అయితే, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2.0 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 6.88 శాతం.

**పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు**
పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 5.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్య కాలంలో దీని సంచిత ఇండెక్స్ కూడా 2.3 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 28.04 శాతం.

ఎరువుల ఉత్పత్తిలో పెరుగుదల
సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఎరువుల ఉత్పత్తి 1.9 శాతం పెరిగింది. దీనితో పాటు, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.7 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 2.63 శాతం.

ఉక్కు ఉత్పత్తి
ఎఐఎలో 17.92 శాతం బరువు కలిగిన ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 1.5 శాతం పెరిగింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 6.1 శాతం పెరిగింది.

అగ్రగామిగా సిమెంట్ రంగం
సిమెంట్ రంగం ఎఐఎలో అగ్రగామిగా నిరూపించబడింది. 5.37 శాతం బరువు కలిగిన ఈ రంగం సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 7.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.6 శాతం పెరిగింది.

విద్యుత్ ఉత్పత్తి
ఇండెక్స్‌లో 19.85 శాతం వెయిటేజీని కలిగి ఉన్న విద్యుత్ రంగం ఉత్పత్తి సెప్టెంబర్, 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 0.5 శాతం తగ్గింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.9 శాతం క్షీణించింది.

# తిరుమల ప్రక్షాళన అంత ఈజీయేనా

**తిరుమల :** తిరుమల తిరుపతి పాలక మండలి ఏర్పాటు ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 24 మందితో ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సగం మంది సొంత రాష్ట్రానికి చెందిన వారైతే మిగతా సగం ఇతర రాష్ట్రాల సభ్యులతో టీటీడీ పాలక మండలి ఏర్పాటైంది. ఎంతోమంది ఆశావాహులు మరెంతో మంది ప్రముఖులు టీటీడీ బోర్డు కు పోటీ పడ్డా ఎట్టకేలకు బీఆర్ నాయుడు చైర్మన్‌గా కూటమి సర్కార్ తిరుమల పాలక మండలిని నియమించింది. ఎన్నో సవాళ్లు మరెన్నో సమస్యలను చాలెంజ్‌గా టీటీడీ కొత్త పాలక మండలి ఏర్పాటు కాబోతోంది..!తిరుమల తిరుపతి దేవస్థానం. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టాప్ ప్రియారిటిగా ఉన్న టీటీడీలో పాలన అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే లక్ష్యం. ఈ మేరకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తిరుమలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు ఇప్పుడు టీటీడీకి నియమించిన కొత్త పాలకమండలి ఏ రకమైన సవాళ్లను, సమస్యలను ఎదుర్కోబోతోంది అన్నది ఇప్పుడు చర్చ.24 మందితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ప్రముఖ రంగాలకు చెందిన ప్రముఖులకు బోర్డులో స్థానం కల్పించింది. ఏపీ నుంచి చైర్మన్ తో పాటు 12 మంది, మరో 12 మందిని ఇతర రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన ఏపీ సర్కార్ బోర్డు సభ్యులుగా మహిళలకు కూడా పెద్ద పీట వేసింది. కూటమిలోని పక్షాలు, అంకితభావంతో పనిచేసిన నేతలకు ప్రియారిటి ఇచ్చిన సీఎం చంద్రబాబు సొంత జిల్లాకు చెందిన బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ గా నియమించారు.టీటీడీ బోర్డులో జిల్లాకు మరింత ప్రాధాన్యం



ఉంటుందని భావించిన కూటమి పార్టీల శ్రేణులు మిశ్రమ స్పందన కనిపిస్తుండగా ఆశావాహులకు మాత్రం టీటీడీ బోర్డు లో స్థానం దక్కకుండా పోయింది. చైర్మన్ తోపాటు చిత్తూరు తిరుపతికి చెందిన వారికి ముగ్గురికి స్థానం దక్కింది. అన్యూహంగా కుప్పం క్లస్టర్ ఇంచార్జ్ శాంతారామ్, మాజీ ఎంపీ పనబాక లక్ష్మికి బోర్డులో స్థానం కల్పించారు. గత ఐదేళ్లలో టీటీడీ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, చేసిన ఖర్చులు పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్త పాలకమండలి తీసుకునే నిర్ణయాలు మరింత కీలకం కానున్నాయి.గత ప్రభుత్వం తిరుమలలో చాలా అరాచకాలకు పాల్పడిందంటూ ఇప్పటికే ఆరోపణలు చేసిన కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తన ముందున్న లక్ష్యం ఏంటో స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా తిరుమలకే వెళ్లలేకపోయానన్న టీటీడీ బోర్డు కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యం అని తెలిపారు. భక్తులకు సంతృప్తికరమైన స్వామివారి దర్శనం కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం కాబోతోంది.కొత్త పాలక మండలికి సాధారణ భక్తులే ప్రియారిటిగా మారబోతోంది. గత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదంగా మారిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారంపై కొత్త పాలక మండలి దృష్టి సారించబోతుంది. శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేయాలన్న ఆలోచన లో కొత్త పాలక మండలి భక్తులకు గంటలోపే దర్శనం జరిగేలా ఎలాంటి విధానం అమలు చేయాలో దానిపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. టైం స్లాట్ పద్ధతిని తీసుకురావడంతో పాటు త్వరితగతిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. అలాగే, వీఐపీ దర్శనాలు, వాళ్ళు ఇచ్చే సిఫారసు లెటర్ల తోపాటు ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన కల్తీ నెయ్యి వ్యవహారం కొత్త పాలకమండలికి సవాళ్లుగా మారబోతున్నాయి.మరోవైపు గత ప్రభుత్వంలోని బోర్డు తీసుకున్న నిర్ణయాలు, అందులో దాగి ఉన్న అక్రమాలను బయట పెట్టడంతో పాటు తిరిగి అలాంటి నిర్ణయాలకు తావు లేకుండా చేయడమే కొత్త పాలకమండలి ముందున్న లక్ష్యంగా ఉంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలకమండలిలోని సభ్యులే కొందరు కొత్త పాలకమండలి లోనూ ఉండడంతో అప్పుడు తీసుకున్న నిర్ణయాలు తప్పని ఇప్పుడు తేల్చే బాధ్యత ఎవరిదన్నది కూడా మరో చర్చగా మారే అవకాశం ఉంది. మరోవైపు టీటీడీ బడ్జెట్‌లో దాదాపు మొత్తం సొమ్ము ఇంజనీరింగ్ పనులకు కేటాయించడం, శ్రీవాణి ట్రస్ట్ నిధులను ఇష్టరాజ్యంగా ఖర్చు పెట్టడం ఎవరి ప్రయోజనాలకు మేలు జరిగిందన్న విషయాన్ని కూడా కొత్త పాలక మండలి తేల్చాల్సి ఉంది. చూడాలి మరీ కొత్త పాలక మండలి ఏమేరకు సంచలన నిర్ణయాలు తీసుకుంటుందో..!

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను సన్మానించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలో భువనగిరి కలెక్టర్ హనుమంతరావు ఐకెపి సెంటర్ లను పర్యవేక్షిస్తున్న సందర్భంలో తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామేలు తన వ్యవసాయ క్షేత్రంలో వరి కోతలు మొదలైన సందర్భంగా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి వరి ధాన్యాన్ని అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అనంతరం బిక్కేరు వాగు పై ఉన్న ధర్మారం చెక్ డ్యాం ను ఎమ్మెల్యే మందుల సామేలు కలెక్టర్ హనుమంతరావు లు కలిసి పరిశీలించారు



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇంటి జాబితా తయారి

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబర్ 01:** ముధోల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇంటి జాబిత తయారు చేయడంలో భాగంగా ఎంపీడీవో శివకుమార్ స్టిక్కర్ లను అంటించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఈనెల 6 నుండి సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తుంది. ఏర్పాట్లలో భాగంగా ఇంటి జాబితాను తయారు చేయడంతో పాటు ఇంటికి స్టికరింగ్ వేస్తున్నారు. జాబితాను అందించిన తర్వాత ఎన్యుమరేటర్ లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వే ను చేపట్టనున్నారు. ఎన్యుమరేటర్లకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని వెల్లడించారు. కుటుంబ వివరాలను సక్రమంగా అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్ గౌడ్ జూనియర్ అసిస్టెంట్ అనూష గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 01:** మండలంలోని అష్ట గ్రామానికి చెందిన దిలార్పూర్ భూమన్న అనే రైతుకు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. రైతు భూమన్న తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే పంట పొలాల్లో మేత కోసం గేదె వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడనే మృతి చెందినట్లు తెలిపాడు. సంఘటనా స్థలాన్ని పశు వైద్యాధికారి రవీందర్ పరిశీలించి పోస్టుమార్టం ని ర్వహించారు.మృతి చెందిన గేదె విలువ రూ. 60 వేల వరకు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం అందేలా చూడాలని రైతు భూమన్న ప్రభుత్వాన్ని అధికారులను వేడుకున్నాడు



## ఖతార్ లో ముప్కాల్ నాగం పేట వాసి బదనపల్లి సాయన్న పది నెలలుగా కోమాలో

హైదరాబాద్ నిమ్స్ లో ఉచిత వైద్యం కోసం సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 01:** గత పది నెలలకు పైగా ఖతార్ లోని ఓ హాస్పిటల్ లో కోమా స్థితిలో ఉన్న నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం నాగం పేట గ్రామానికి చెందిన బదనపల్లి సాయన్న అనే పేషేంట్ ను కంపెనీ యాజమాన్యం శుక్రవారం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించింది. మేము పేదవాళ్లం ప్రైవేట్ హాస్పిటల్ బిల్లులు భరించే స్థోమత లేదని నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిషన్ ఇప్పించి, ఉచిత వైద్యం అందించాలని పేషేంట్ భార్య ప్రేమల, కుమారులు వికాస్, వినీత్ లు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కోమా పేషేంట్ ను ఖతార్ నుంచి ఇండియాకు తెప్పించడం నిమ్స్ అడ్మిషన్ కోసం కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి సమన్వయం చేస్తున్నారు.



## ఈ 12 13 తేదీల్లో నిజామాబాద్ లో బాలోత్సవం



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 01:** జన విజ్ఞాన వేదిక మల్లు స్వరాజ్యం ట్రస్ట్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో నవంబర్ 12 13 తేదీల్లో నిజామాబాద్ బాలోత్సవాన్ని మోపాల్ లోని రెసిడెన్సి స్కూల్ లో నిర్వహిస్తున్నట్లు స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి ప్రధాన కార్యదర్శి నర్రా రామారావు తదితరులు ప్రెస్సిడెన్సి స్కూల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. నిజామాబాద్ పాత మండల పరిధిలోని దాదాపు 200 ప్రైవేటు ప్రభుత్వ,స్కూల్స్ నుంచి విద్యార్థిని విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొనేందుకు హాజరుకానున్నారని వారు తెలిపారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com